# వ్యవసాయ క్షేత్ర యాంత్రీకరణ
# మరియు
# పంటకోత పరికరాలు

# వ్యవసాయ యాంత్రీకరణ

వ్యవసాయ యాంత్రీకరణ : "వ్యవసాయ క్షేత్ర పనులలో పశువుల మరియు మనుష్యుల యొక్క సామర్థ్యానికి ప్రత్యామ్నాయంగా యంత్రపరికరాలను అభివృద్ధిపరచి వాటిని వినియోగించుట".

*"వ్యవసాయ కార్మికులతో సహా సంబంధంగల ఇబ్బందులను తొలగించి, గరిష్ఠ సమయ అవధులలోపు లక్ష్యాలను నెరవేర్చడానికి గల సమయాన్ని, కార్మిక సంబంధ ఆటంకాలను అధిగమిస్తుంది. సుస్థిర ఫలితాలకు దారితీసే వ్యవసాయ పర్యావరణ అంశాలను ప్రభావితం చేయగలుగుతుంది".*

వ్యవసాయ యాంత్రీకరణ మానవుల, దుక్కిటెద్దుల కష్టాన్ని తగ్గించడం, పంటలు వేసే తీవ్రతను పెంచడం, వివిధ పంట ఉత్పాదకాల (విత్తనం, రసాయనాలు, ఎరువులు, సాగునీరు, నీరు మొదలగునవి) వినియోగ సమర్థతను మదింపుచేయడం, కాలవధులలో ఖచ్చితత్వం, పంట ఉత్పత్తిలో వివిధ దశలలో నష్టాలను తగ్గించడం అనే అంశాల ఉద్దేశంతో విద్యుత్ వనరులు, మెరుగైన వ్యవసాయ పనిముట్ల వాడకాన్ని వ్యవసాయ యాంత్రీకరణ సూచిస్తుంది. తక్కువ ఉత్పత్తి వ్యయంతో ఉత్పాదకత ఉత్పత్తిని పెంచడం వ్యవసాయ యాంత్రీకరణ అంతిమ లక్ష్యం.

వ్యవసాయ యాంత్రీకరణ వ్యవసాయ మరియు అనుబంధ ఉత్పత్తుల యొక్క లక్షణాత్మక మరియు గుణాత్మక విలువల యొక్క నష్టాన్ని తగ్గిస్తూంది. ఉత్పత్తుల యొక్క విలువలను పెంచడమే గాకుండా వ్యవసాయ అనుబంధ ఆధారిత పరిశ్రమలను నెలకొల్పడం ద్వారా ఆదాయం మరియు ఉపాధి అవకాశాలను కల్పిస్తూంది. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ఇది ఒక ముఖ్య వనరుగా ఉపయోగపడుచున్నది.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వ్యవసాయాంత్రీకరణ అభివృద్ధిలో ఉన్నప్పటికి దీని వ్యాప్తి అన్ని ప్రాంతాలకు సమానంగా లేదు. ఇందుకు గల కారణాలుగా తక్కువ మరియు ఎక్కువ చోట్ల ఉన్న వ్యవసాయ కమతాలు, చిన్నకారు రైతులలో వ్యవసాయ పనిముట్ల పట్ల అవగాహనా రాహిత్యం మరియు మెట్ట ప్రాంత వ్యవసాయంగా పేర్కొనవచ్చు. ప్రతి ప్రభుత్వం రైతులకు వారి వారి అవసరాలకు రాయితీ పై వ్యవసాయ యంత్ర పరికరాలను అందించడం ద్వారా పై సమస్యలను సులభంగా అధిగమించవచ్చు.

చిన్న చిన్న వ్యవసాయ కమతాలు మరియు వర్షాధారిత వ్యవసాయం ఇంకా ఉండటం వలన వ్యవసాయాంత్రీకరణను పూర్తి స్థాయిలో చేపట్టలేకున్నాము. పూర్తి స్థాయి వ్యవసాయ యాంత్రీకరణ ద్వారా ఉపాధిని పొందడమే కాకుండా అన్ని రకాల వ్యవసాయ పనులను సకాలంలో పూర్తి చేయడం జరుగుతుంది.

## రాష్ట్రంలో యాంత్రీకరణ స్థితి :

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వ్యవసాయ విద్యుత్ లభ్యత హెక్టారు ఒక్కంటికి 2.00 కెడబ్ల్యు కంటే తక్కువగా ఉంది. ఇది చాలా తక్కువ. మెరుగుపరచడానికి చాలా అవకాశం ఉంది. అందువలన అధిక వ్యయానికి గల యంత్రాలను సేకరించడానికి తగిన సబ్సిడీలను సమకూర్చడం ద్వారా మరియు ఇప్పటికే వ్యవసాయ యాంత్రీకరణలో పటిష్టంగా ఉన్న అభివృద్ధి చెందిన ప్రాంతాలకు అదనంగా ఆర్థికంగా వెనుకబడివున్న ప్రాంతాలపై మరింత కేంద్రీకరణ ద్వారా మెరుగుపరచవచ్చు.

వ్యవసాయ విధానం మానవశక్తిని, పశువుల శక్తిని, ట్రాక్టరు శక్తిని వినియోగించుకోవడాన్ని కొనసాగిస్తుంది. సేద్యం క్రిందకు మరింత భూమిని తీసుకొని రావడానికి, యూనిట్ విస్తీర్ణం ఒక్కంటికి ఉత్పాదకతను మెరుగుపరచడానికి వీలుగా

ట్రాక్టర్లు, పవర్ టిల్లర్లు ఆయిల్ ఇంజనీర్లు, ఎలక్ట్రిక్ మోటార్లు, పునరుత్పాదక ఇంధనం వంటి ఇతర వనరులను ప్రవేశపెట్టవలసిన అవసరం ఉంది.

వ్యవసాయ యాంత్రీకరణ పంటల సాంద్రతను పెంచడంలో గణనీయమైన పాత్రను కలిగివుంది. అంతేకాకుండా, సాగు చేసిన మొత్తం పంట విస్తీర్ణ శాతం అనేది పంట సాంద్రతకు సంబంధించినది. గొట్టపు బావుల సాగునీరు మరియు యాంత్రీకరణ శక్తి వంటి సదుపాయాలు రైతులు వారి క్షేత్రాలలో పంటలు వేసే సాంద్రతను పెంచడానికి దోహదపడుతుంది. పంటలు వేసే సాంద్రత ప్రధానంగా వార్షిక నీటి లభ్యత, అందుబాటులో వున్న వ్యవసాయ విద్యుత్‌పై ఆధారపడివుంటుంది.

## వ్యవసాయ యాంత్రీకరణ ఆవశ్యకతలను కల్పిస్తున్న కారకాలు :

- ★ గ్రామీణ కార్మికులు పట్టణ ప్రాంతాలకు వలస వెళ్ళడం, వ్యవసాయ కార్మికులపై వ్యయం పెరగడం.
- ★ సుస్థిర వ్యవసాయ ఉత్పాదకత
- ★ ఋతుపవనాలపై అధికంగా ఆధారపడడం
- ★ తక్కువ కాలంలో చక్కటి టర్నోవుట్ కోసం అధిక వ్యయ యంత్రాలకు ఆవశ్యకత.
- ★ ట్రాక్టర్లను వాడటంవల్ల చక్కగా దుక్కి దున్నడం, కార్యకలాపాల సమకాలీనత, సీడ్-కం-ఫెర్టిలైజర్స్ డ్రిల్స్ వాడకం వల్ల విత్తనాలు, ఎరువులు పంపిణీ, ప్లేస్‌మెంట్‌లో ఖచ్చితత్వం వల్ల వ్యవసాయ ఉత్పాదన పెరగడం.

## నిధుల సమీకరణ :

- ★ రాష్ట్ర అభివృద్ధి ప్రణాళిక (ఎస్‌డిపి) – వ్యక్తిగత రైతులకు వ్యక్తిగత పనిముట్లు/ఉపకరణాలను సరఫరా చేయడం ఉద్దేశ్యంగా ఉంది. ఈ పథకం పంటల నిర్వహణలలో ఏకైక నిర్వహణకు వీలు కల్పిస్తుంది. దీనికి ఎస్‌డిపి (రాష్ట్ర అభివృద్ధి ప్రణాళిక) ద్వారా రాష్ట్ర ప్రభుత్వంచే నిధులన సమకూర్చడమయింది. 2017-18 బడ్జెట్ అంచనాలలో బడ్జెట్ కేటాయింపు రూ. 146.63 కోట్లు.

- ★ రాష్ట్రీయ కృషి వికాస్ యోజన (ఆర్‌కెవివై) – రైతుల సమూహానికి (రైతు మిత్ర బృందాలు / ఉమ్మడి బాధ్యత బృందాలు మొదలగునవి) పంట ఆధారిత యంత్ర పరికరాల సమూహాన్ని సరఫరా చేయడమనేది 60:40 (కేంద్రం : రాష్ట్రం) నిధులను అందించే విధానంలో కేంద్ర రంగ పథకం ఉద్దేశంగా ఉంది. ఈ పరికరాల సమూహం నిర్దిష్ట పంట యొక్క అన్ని / ప్రధాన వ్యవసాయ కార్యకలాపాలను నిర్వర్తించడం ఉద్దేశంగా ఉంది. ఈ పథకానికి ఆర్‌కెవివై ద్వారా (రాష్ట్రీయ కృషి వికాస్ యోజన) కేంద్ర ప్రభుత్వ నిధులను అందిస్తుంది. 2017-18 బడ్జెట్ అంచనాలలో బడ్జెట్ కేటాయింపు రూ. 113.16 కోట్లుగా ఉంది.

- ★ వ్యవసాయ యాంత్రీకరణపై సబ్ మిషన్ (ఎస్‌ఎంఎఎం) : వ్యవసాయ యంత్రాల సరఫరా కోసం 60:40 (కేంద్రం : రాష్ట్రం) నిధులను సమకూర్చే కేంద్ర రంగ పథకం. శిక్షణ ప్రదర్శనలకు నూటికి నూరు శాతం నిధులను సమకూర్చడమవుతుంది. 2017-18 బడ్జెట్ అంచనాలలో బడ్జెట్ కేటాయింపు రూ. 155.765కోట్లుగా ఉంది.

2017-18 సంవత్సరంలో వ్యవసాయ యాంత్రీకరణ నిమిత్తం మొత్తం బడ్జెట్ కేటాయింపు రూ. 415.555 కోట్లుగా ఉంది. అధిక మొత్తాలు ఇమిడివున్నందున పథకం అమలులో పారదర్శకతకు అధిక ప్రాముఖ్యతను ఇవ్వడమయింది.

దరఖాస్తును అందుకోవం మొదలుకొని పరికరాల పంపిణీ వరకు తక్షణ, పారదర్శక లావాదేవీ వుండేలా చూడటానికి గడిచిన రెండు సంవత్సరాల నుండి మీ సేవా ద్వారా ఆన్‌లైన్ అప్లికేషన్ విధానాన్ని అనుసరించడం అనేది అత్యంత విజయవంతమైంది.




## ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రభుత్వ - ప్రైవేట్ యాజమాన్య భాగస్వామ్యంలో అద్దె యంత్రాల కేంద్రాల ఏర్పాటు:

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 100.00 లక్షల హెక్టార్ల భౌగోళిక విస్తీర్ణం ఉండగా 80.96 లక్షల హెక్టార్లలో పంటలు సాగు చేయబడుచున్నది. ఇందులో 65.39 లక్షల హెక్టార్ల లో పూర్తి స్థాయి వ్యవసాయ యాంత్రీకరణకు వీలు ఉండగా 34.35 లక్షల హెక్టార్ల చిన్న మరియు సన్నకారు కమతాలు ఉన్నవి.

వ్యవసాయ మరియు ఉద్యాన పంటలు వివిధ రకాల వ్యవసాయ - వాతావరణ ఆధారిత మండలాలలో సాగు చేయబడుచున్నవి. ఈ పంటలలో అధిక దిగుబడులు సాధించడానికి వాతావరణ సమస్యలు, వ్యవసాయ కూలీల కొరత మరియు గ్రామీణ కార్మికులు పట్టణ ప్రాంతాలకు వలస వెళ్ళడం వంటి ప్రధాన సమస్యలు ప్రతికూలంగా ఉన్నవి. ఇటువంటి పరిస్థితులలో వ్యవసాయ దిగుబడులు మరియు ఉత్పాదకతలను పెంచడానికి వ్యవసాయ యాంత్రీకరణ ఒక్కటే మార్గము. అన్ని రకాల వ్యవసాయ యంత్ర పరికరాల పై ప్రభుత్వం రాయితీ ఇస్తున్నప్పటికి అధిక ధరలు కలిగిన యంత్రాలను అందరు రైతులు కొనుగోలు చేయలేకపోవుచున్నారు. అందువలన చిన్న మరియు సన్నకారు రైతుల ప్రయోజనార్ధం ఈ పెద్ద యంత్రాలను అద్దె ప్రాతిపదికన అందుబాటులోనికి తేవడమే ఈ " అద్దె యంత్ర కేంద్రాల" స్థాపన యొక్క ముఖ్య ఉద్దేశ్యం.

దరఖాస్తు దారుడు జిల్లా స్థాయిలో ఎంపిక చేయబడి మండల స్థాయిలో కేంద్రాలను ఏర్పాటు చేయవలసి ఉంటుంది. ఒక దరఖాస్తు దారుడు ఒక్క జిల్లాలోనే కాకుండా ఇతర జిల్లాలలో కూడా ఈ అద్దె కేంద్రాలను ఏర్పాటు చేయ వీలున్నది

దరఖాస్తు దారుల ఎంపిక జిల్లా స్థాయిలో జరుగుతున్నప్పుడు పంటల వారీగా వ్యవసాయ యాంత్రీకరణ పరికరములు తయారుచేయు వారికి ప్రాముఖ్యతనివ్వడం జరుగుతుంది. ప్రతి జిల్లాలో 10% కేంద్రాలను ఎన్.జి.ఓ లేదా సహాకార పరపతి సంఘాలు లేదా రైతు ఉత్పత్తి సంస్థలకు కేటాయించడం జరుగుతుంది.

## కేంద్రాల ఏర్పాటుకు ప్రభుత్వ సహాయం:

వ్యవసాయ శాఖ ద్వారా 2017-18 సం॥నికి 200 అద్దె యంత్ర కేంద్రాలను (ప్రతి కేంద్రం 50 లక్షల నుండి కోటి రూపాయల వరకు ) ప్రభుత్వం ఏర్పాటు చేయదలచినది. దీని కోసం ప్రతి కేంద్రానికి 50% రాయితీ ని ప్రభుత్వం ఇస్తున్నది. ఈ పథకం యొక్క పూర్తి ఖరీదు 150 నుండి 170 కోట్లు.

## అద్దె ధరల ఖరారు:

జిల్లా కలెక్టరు అధ్యక్షతన ఏర్పాటు చేయబడిన " జిల్లా ఆచరణ సమితి" అద్దె కేంద్ర యంత్రాల యొక్క అద్దె ధరలను ఖరారు చేస్తుంది. ఈ కమిటీలో జిల్లా కలెక్టరు అధ్యక్షులుగా ఉండగా జిల్లా సంయుక్త వ్యవసాయ సంచాలకులు, ఇద్దరు అభ్యుదయ రైతులు ఆ జిల్లాలో ప్రముఖ వ్యవసాయ యంత్ర పరికరాల తయారీ సంస్థ ప్రతినిధి, సహాయ వ్యవసాయ సంచాలకులు (వ్యవసాయ యాంత్రీకరణ), అద్దె యంత్ర కేంద్రాల ప్రతినిధి, వ్యవసాయ విశ్వవిద్యాలయ ప్రతినిధి మరియు జిల్లా మేనేజరు ఆంధ్రప్రదేశ్ ఆగ్రోస్ కమిటీ సభ్యులుగా ఉంటారు.

ఇంధన ధరలు, బ్యాంకు లోను వడ్డీ, నికర ఆదాయం, డ్రైవర్ల జీతం, మరమత్తుల ఖర్చు, కేంద్రం నుండి పంట క్షేత్రాల దూరం, యంత్రం యొక్క జీవిత కాలం మరియు ఇతర ఖర్చులను దృష్టిలో ఉంచుకొని కమిటీ అద్దె రేట్లను నిర్ణయించడం జరుగుతుంది. చిన్న మరియు సన్నకారు రైతులకు అద్దె రేట్లు పెద్ద రైతుల కంటే తక్కువ ఉండేటట్లుగా ఈ కమిటీ నిర్ణయిస్తుంది. అద్దె ధరలు సరసమైనవిగాను, యధార్థమైనవిగాను మరియు మార్కెట్ రేట్లకు అనుగునంగా కాలాన్ని బట్టి ఈ కమిటీ నిర్ణయిస్తుంది.

రైతులకు సాంకేతిక విజ్ఞాన సహాయం: దరఖాస్తు దారుడు మానవ నిర్ధేశిత లేదా స్వయం చలిత (అటోమెటిక్) విధానం ద్వారా యంత్ర పరికరాలను బుకింగ్ చేయడానికి, ఆ సమయంలో యంత్ర పరికరం అందుబాటులో ఉన్నది లేనిది తెలుసుకోవడం కోసం మరియు డ్రైవర్లు అందుబాటులో ఉన్నారా లేదా వంటి అంశాలను ఫోన్ ద్వారా లేదా టోల్ ఫ్రీ నంబరు ద్వారా లేదా మొబైల్ యాప్ ద్వారా లేదా వెబ్‌సైట్ ద్వారా రైతులకు అందుబాటులో ఉంచాలి.

2017-18 వ్యవసాయ యాంత్రీకరణ పథకాల క్రింద అవసరమైన మరియు సరఫరా చేయవలసి వున్నట్టి పరికరాలను వ్యవసాయ విశ్వవిద్యాలయం, సిఆర్ఐడిఏ (సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ డ్రై లాండ్ అగ్రికల్చర్), సిఐపిఇటి (సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ప్లాస్టిక్ ఇంజనీరింగ్ టెక్నాలజీ), ఎఫ్ఎంటిటిఐ (ఫామ్ మెషినరీ ట్రైనింగ్ & టెస్టింగ్ ఇన్‌స్టిట్యూట్), రైతులు, వ్యవసాయశాఖ నుండి మండల, జిల్లాస్థాయి అధికారులతో సంప్రదించి ఖరారు చేయడం జరిగింది.

2017-18 కాలంలో వివిధ వ్యవసాయ యాంత్రీకరణ సబ్సిడీ పథకాల క్రింద సరఫరా కోసం ఖరారు చేసిన పరికరాలు భూమిని సిద్ధం చేయడం మొదలుకొని పంట, పంట అనంతర దశ వరకు ఈ క్రింది విధంగా రైతులకు ఉపయుక్తంగా ఉంటాయి.

# 1) MSRI ప్యాకేజి :




| క్రమ సంఖ్య | యంత్రముల వివరణ | పరిమాణము | నిపుణుల కమిటీల సిఫార్సులు |
|---|---|---|---|
| 1. | నాట్లు పెట్టు యంత్రము (చేతితో) లేదా స్వయంగా విత్తనాలు నాటు యంత్రము | 1 | ఐచ్ఛికం |
| 2.. | నర్సరీ ట్రేలు | 8000 to 10000 | ఐచ్ఛికం |
| 3. | 6 వరుసలు లేదా 8 వరుసల వరినారు వేయు యంత్రం | 1 or 2 | 1 తప్పక 1 ఐచ్ఛికం |
| 4. | తడినేలను చదును చేయు యంత్రము | 1 | ఐచ్ఛికము |
| 5. | రోటోవేటర్‌తో కూడిన 35హెచ్‌పి లేదా అంతకంటే ఎక్కువ సామర్థ్యం గల ట్రాక్టరు | 1 | తప్పక |
| 6. | నేలలో మట్టిగడ్డలను ముక్కలు చేయు యంత్రం 5 హెచ్‌పి | 1 | ఐచ్ఛికము |
| 7. | కలుపు తీయు యంత్రము | 1 to 4 | ఐచ్ఛికము |
| 8. | దున్నే యంత్రము | 1 | ఐచ్ఛికము |
| 9. | లేజర్‌తో నడచు నేలను చదునుచేయు ట్రాక్టరు | 1 | తప్పక |

2) **4 వాకర్ వరి నారు యంత్రము లేదా 6 వరుసలు** Mini SMRI యంత్రము



నాట్లు వేసే యంత్రము (4 వరుసలు)



రీపర్



మినీ ట్రాక్టర్ మరియు రోటోవేటర్

పవర్ టిల్లర్





వరి నూర్పిడి యంత్రం

| క్ర. సం. | యంత్రముల వివరణ | పరిమాణము | నిపుణుల కమిటీల సిఫార్సులు |
|---|---|---|---|
| 1. | 4 వాకర్ వరి నారు యంత్రము లేదా 6 వరుసలు లేదా 8 వరుసలు రైడింగ్ టైప్ | **1** | తప్పక |
| 2. | నర్సరీ ట్రేలు | **1600 to 2200** | ఐచ్ఛికము |
| 3. | మాన్యువల్ సీడ్లింగ్ మెషిన్ | **1** | ఐచ్ఛికము |
| 4. | వరి కోయు యంత్రము / కోసి కట్టలు కట్టు యంత్రము | **1** | ఐచ్ఛికము |
| 5. | పవర్ టిల్లర్, రోటరీ టిల్లర్‌తో సహా లేదా 4 వీల్ డ్రైవ్ మినీ ట్రాక్టర్, రోటోవేటర్‌తో కలిపి (< 24 HP) | **1** | తప్పక |
| 6. | పాడీ థ్రెషర్ | **1** | ఐచ్ఛికము |

## 3) మొక్కజొన్న కొరకు యంత్రాల ప్యాకేజీ




| క్ర.సం | యంత్రముల వివరణ | పరిమాణము | నిపుణుల కమిటీల సిఫార్సులు |
|---|---|---|---|
| 1. | 35 హెచ్‌పి కంటే ఎక్కువగా రోటోవేటర్‌తో సహ ట్రాక్టరు | 1 | ఐచ్ఛికము |
| 2. | ట్రాక్టరు డ్రాన్ మల్టీ క్రాప్ ప్లాంటర్ | 1 | తప్పక |
| 3. | ట్రాక్టర్ డ్రాన్ జీరో సీడ్ జీరో టిల్ సీడ్ డ్రిల్ | 1 | ఐచ్ఛికము |
| 4. | మొక్కజొన్న కంబైన్డ్ హార్వెస్టర్ (టైర్ లేదా ట్రాక్ టైప్) | 1 | తప్పక |
| 5. | లేజర్ గైడెడ్ లాండ్ లెవెలర్ – ట్రాక్టర్ ఆపరేటెడ్ | 1 | ఐచ్ఛికము |

## 4) వేరుశనగ యంత్రాల ప్యాకేజీ



ట్రాక్టర్ మరియు రోటోవేటర్



వేరుసెనగ విత్తన డ్రిల్ (గొర్రు)



వేరుసెనగ విత్తనం వేసే యంత్రం




వేరుసెనగ పంటకోత యంత్రం




వేరుసెనగ నూర్పిడి యంత్రం

| క్ర.సం. | యంత్రములు | పరిమాణము | నిపుణుల కమిటీ సిఫార్సులు |
|---|---|---|---|
| 1. | 35 హెచ్‌పి కంటే ఎక్కువ రోటోవేటర్‌తో కూడిన ట్రాక్టరు | 1 | ఐచ్ఛికము |
| 2. | ట్రాక్టర్ డ్రాన్ మల్టీ క్రాప్ ప్లాంటర్ | 1 | తప్పక |
| 3. | గ్రౌండ్‌నట్ డిగ్గర్ / షేకర్ కం విండ్ రోవర్ | 1 | ఐచ్ఛికము |
| 4. | ట్రాక్టర్ ఔంటెడ్ బూం స్ప్రేయర్/ఏరో బ్లాస్ట్ స్ప్రేయర్ (400 లీటర్ల కెపాసిటి) | 1 | ఐచ్ఛికము |
| 5. | పవర్ ఆపరేటెడ్ గ్రౌండ్ నట్ వెట్ కోడ్ క్రష్నర్ లేదా డ్రైకోడ్ క్రష్నర్ (పవర్ ఆపరేటెడ్) | 1 | తప్పక |
| 6. | 4 రో బుల్లక్ డ్రాన్ ఆటోమేటిక్ గ్రౌండ్ నట్ ప్లాంటర్ | 1 | ఐచ్ఛికము |
| 7. | హాండ్ ఆపరేటెడ్ గ్రౌండ్ నట్ డెకోర్టికేటెడ్ | 1 | ఐచ్ఛికము |
| 8. | ఇంటర్ కల్టివేషన్ ఎక్విప్‌మెంట్ ఎలాంగ్ విత్ స్లిమ్ టైర్స్ | 1 | ఐచ్ఛికము |

## 5) కోతల యంత్రాల ప్యాకేజీ



వరికోత యంత్రం



వరిగడ్డిని కట్టలు కట్టే యంత్రం





ష్రెడ్డర్ కమ్ మల్చర్

| క్ర. సం. | వివరములు | పరిమాణం | నిపుణుల కమిటీ సిఫార్సులు |
|---|---|---|---|
| 1.. | సెల్ఫ్ ప్రొపెల్లెడ్ కంబైన్డ్ హార్వెస్టర్ | 1 | తప్పక |
| 2. | స్ట్రా బేలర్ / ష్రెడ్డర్ కమ్ ముల్చెర్ | 1 | తప్పక |

## పథకాల వారీగా జిల్లాల వారీగా 2017-18 సం॥నకు నిధుల కేటాయింపు

(రూ. లక్షలలో)

పథకము : SDP 2017-18

| క్ర.సం | జిల్లా | జనరల్ | ఎస్‌సిఎస్‌పి | టిఎస్‌పి | మొత్తం |
|---|---|---|---|---|---|
| 1 | శ్రీకాకుళం | 622.70 | 170.60 | 59.71 | 853.02 |
| 2 | విజయనగరం | 367.56 | 100.70 | 35.25 | 503.51 |
| 3 | విశాఖపట్నం | 292.00 | 80.00 | 28.00 | 400.00 |
| 4 | తూర్పుగోదావరి | 810.67 | 222.10 | 77.74 | 1110.51 |
| 5 | పశ్చిమ గోదావరి | 1044.27 | 286.10 | 100.14 | 1430.51 |
| 6 | కృష్ణా | 697.52 | 191.10 | 66.89 | 955.51 |
| 7 | గుంటూరు | 969.81 | 265.70 | 93.00 | 1328.51 |
| 8 | ప్రకాశం | 576.19 | 157.86 | 55.25 | 789.30 |
| 9 | నెల్లూరు | 663.79 | 181.86 | 63.65 | 909.30 |
| 10 | కర్నూలు | 1003.71 | 274.99 | 96.25 | 1374.94 |
| 11 | అనంతపురము | 1271.58 | 348.38 | 121.93 | 1741.89 |
| 12 | కడప | 1110.86 | 304.35 | 106.52 | 1521.73 |
| 13 | చిత్తూరు | 1273.41 | 348.88 | 122.11 | 1744.40 |
| | **మొత్తం** | **10704.07** | **2932.62** | **1026.42** | **14663.11** |

## పథకము : SMAM 2017-18 సబ్‌మిషన్ ఆన్ అగ్రికల్చర్ మెకనైజేషన్

(రూ. లక్షలలో)

| క్ర.సంఖ్య | జిల్లా పేరు | జనరల్ | యస్‌సి | యస్‌టి | మొత్తం |
|---|---|---|---|---|---|
| 1 | శ్రీకాకుళం | 522.42 | 147.16 | 66.22 | 735.80 |
| 2 | విజయనగరం | 287.15 | 80.89 | 36.40 | 404.43 |
| 3 | విశాఖపట్నం | 381.41 | 107.44 | 48.35 | 537.20 |
| 4 | తూర్పు గోదావరి | 768.98 | 216.61 | 97.48 | 1083.07 |
| 5 | పశ్చిమ గోదావరి | 1637.12 | 461.16 | 207.52 | 2305.80 |
| 6 | కృష్ణా | 462.21 | 130.20 | 58.59 | 651.00 |
| 7 | గుంటూరు | 891.76 | 251.20 | 113.04 | 1256.00 |
| 8 | ప్రకాశం | 865.28 | 243.74 | 109.68 | 1218.70 |
| 9 | నెల్లూరు | 396.82 | 111.78 | 50.30 | 558.90 |
| 10 | కర్నూలు | 764.17 | 215.26 | 96.87 | 1076.30 |
| 11 | అనంతపురము | 494.59 | 139.32 | 62.69 | 696.60 |
| 12 | కడప | 2404.42 | 677.30 | 304.79 | 3386.50 |
| 13 | చిత్తూరు | 626.01 | 176.34 | 79.35 | 881.70 |
| | **మొత్తం** | **10502.32** | **2958.40** | **1331.28** | **14792.00** |

## పథకాల వారీగా జిల్లాల వారీగా 2017-18 సం॥నకు నిధుల కేటాయింపు

(రూ. లక్షలలో)

| పథకము : RKVY 2017-18 | | | | | |
|---|---|---|---|---|---|
| క్ర.సం | జిల్లా | జనరల్ | ఎస్‌సిఎస్‌పి | టిఎస్‌పి | మొత్తం |
| 1 | శ్రీకాకుళం | 294.56 | 80.70 | 28.25 | 403.50 |
| 2 | విజయనగరం | 208.78 | 57.20 | 20.02 | 286.00 |
| 3 | విశాఖపట్నం | 21.90 | 6.00 | 2.10 | 30.00 |
| 4 | తూర్పుగోదావరి | 658.83 | 180.50 | 63.18 | 902.50 |
| 5 | పశ్చిమ గోదావరి | 936.23 | 256.50 | 89.78 | 1282.50 |
| 6 | కృష్ణా | 273.75 | 75.00 | 26.25 | 375.00 |
| 7 | గుంటూరు | 538.38 | 147.50 | 51.63 | 737.50 |
| 8 | ప్రకాశం | 63.88 | 17.50 | 6.13 | 87.50 |
| 9 | నెల్లూరు | 237.25 | 65.00 | 22.75 | 325.00 |
| 10 | కర్నూలు | 1538.48 | 421.50 | 147.53 | 2107.50 |
| 11 | అనంతపురము | 881.48 | 241.50 | 84.53 | 1207.50 |
| 12 | కడప | 1198.30 | 328.30 | 114.91 | 1641.50 |
| 13 | చిత్తూరు | 1408.90 | 386.00 | 135.10 | 1930.00 |
| మొత్తం | | 8260.68 | 2263.20 | 792.12 | 11316.00 |

